మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం

● పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి రూరల్/ సుల్తానాబాద్, జనవరి 6: మహిళా సంక్షేమానికి రేవంత్‌రెడ్డి సర్కారు అధిక ప్రాధాన్యమిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి మండలం నిట్టూరు, నిమ్మపల్లిలో గ్రామసభలు, సుల్తానాబాద్‌లోని ఒకటో వార్డు సభకు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. పెద్దపల్లి ఎంపీడీవో సమావేశ మందిరంలో 80 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయా చోట్ల ఎమ్మెల్యే మాట్లాడారు. గృహలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500, రూ. 500కే వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అందిస్తామని చెప్పారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, తహసీల్దార్లు రాజ్‌కుమార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో రాజు, ఎంపీవో సుదర్శన్, జడ్పీటీసీ రామ్మూర్తి, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్ మమత, కౌన్సిలర్ మమత, సర్పంచ్ మేల్లశం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి మండలం నిట్టూరులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, జనవరి 6: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో శనివారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తుందని చెప్పారు. ఇప్పటికే మహాలక్ష్మి కింద మహిళలకు ఫ్రీ బస్ జర్నీ, ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు తదితర పథకాలను అమలు చేశామన్నారు. మిగిలిన హామీలను సైతం త్వరలోనే నెరవేరుస్తామని చెప్పారు. నిరుపేద ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతోపాటు ఒక తులం బంగారం అందజేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. కాగా ఎమ్మెల్యే, సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్‌ను జీఎం కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిశారు. ఈ మేరకు జీఎంతో పాటు ఉన్నతాధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

'ప్రజాపాలన'ను పరిశీలించిన దేవసేన

ఉమ్మడి జిల్లా నోడల్ ఆఫీసర్ శ్రీ దేవసేనను సన్మానిస్తున్న సర్పంచ్ ఎల్లవ్వ

ఎలిగేడు, జనవరి 6: లాలపల్లి గ్రామసభలో నోడల్ ఆఫీసర్ శ్రీదేవసేన, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం ప్రజాపాలన అర్జీలు స్వీకరించారు. శ్రీదేవసేన ప్రజాపాలన ప్రక్రియను పరిశీలించారు. పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించి వారితో ముచ్చటించారు. జిల్లాలో రెండేండ్ల పాటు కలెక్టర్‌గా పనిచేసిన సందర్భంలో ఎదురైన అనుభవాలను గ్రామస్తులతో పంచుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రత్యేకాధికారి తిరుపతిరావు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. కాగా, శ్రీదేవసేన, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ అరుణశ్రీని సర్పంచ్ ఎల్లవ్వ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నారాయణపల్లిలో సైతం గ్రామసభ నిర్వహించగా అధికారులు హాజరై దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీధర్, జిల్లా ఉపాధికల్పనాధికారి వై తిరుపతిరావు, డీపీవో చంద్రమౌళి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, సర్పంచులు బూర్ల సింధూజ, మాడ కొండాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ జే స్వర్ణ, ఎంపీవో అనిల్‌రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● విద్యాప్రమాణాల పెంపునకు పక్కా కార్యాచరణ
● సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం
● కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
● తొలిమెట్టు, ఉన్నతి, పది పరీక్షలపై సమీక్ష

పెద్దపల్లి, జనవరి 6: పదో తరగతిలో వంద శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాల పెంపునకు పక్కా కార్యాచరణతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. శనివారం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో తొలిమెట్టు, ఉన్నతి, పదో తరగతి పరీక్షలపై హెచ్ఎంలు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూళ్లల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థుల కనీస సామర్థ్యాల పెంపునకు చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. ప్రతి విద్యార్థికి బేస్‌లైన్ పరీక్ష నిర్వహించి వాస్తవిక నివేదికలు తయారు చేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్నందున ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. 10 నుంచి 15 మంది విద్యార్థులకు ఒక టీచర్‌ను ఇన్‌చార్జిగా నియమించి పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రతి బుధవారం లంచ్ అండ్ లెర్న్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు రోజు స్కూళ్లల్లో భోజనం చేసి విద్యార్థులతో గడపాలని సూచించారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజ నం పెట్టనున్నామని చెప్పారు. అంతకుముందు చెకుముకి సైన్స్ సంబురాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాగా లాలపల్లిలో తడి, పొడి చెత్తను వేరే చేసే విధానాన్ని పరిశీలించి, పంచాయతీ సిబ్బందికి సూచనలిచ్చారు. సమావేశంలో డీఈవో మాధవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్, జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు ఉన్నారు.

సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటు

గోదావరిఖని, జనవరి 6: ప్రభుత్వ సహకారంతో సింగరేణిలో కొత్త గనులు ఏర్పాటు చేస్తామని సీఎండీ ఎన్ బలరామ్ అన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎండీ మాట్లాడారు. ఈ ఏడాది నాలుగు కొత్తగనులతోపాటు మరికొన్ని బొగ్గు బ్లాక్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. కొత్తగూడెం ఏరియాలో వీకే ఓపెన్‌కాస్ట్‌కు సంబంధించి మిగిలిన అనుమతులు పూర్తి చేసుకొని ఈ ఏడాది 30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి సిద్ధం కావాలని ఆదేశించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఈ ఏడాది 60లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

'కేశోరాం'గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే

పాలకుర్తి, జనవరి 6: కేశోరాం సిమెంట్ పర్మినెంట్ యూనియన్ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధానకార్యదర్శి మహేశ్, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, నారాయణ, రమేశ్, మేడగొని రమేశ్, మోహన్, సభ్యులు ఉన్నారు.

సీఎండీని కలిసిన ఎస్టీ ఉద్యోగులు

రామగిరి, జనవరి 6: సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను శనివారం ఆర్జీ -3 ఏరియా ఎస్టీ ఉద్యోగ నాయకులు మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎండీకి చిత్రపటం, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జగన్ నాయక్ (ఈపీ ఆపరేటర్), మాణిక్ రామ్, నరేందర్, చందు తదితరులు ఉన్నారు.

ఈ నెల 10వరకు వాహన చలాన్ల రాయితీ

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 6: పెండింగ్ చలాన్లపై నిర్వహిస్తున్న రాయితీకి ఈనెల 10తేదీ వరకు గడువు ఉందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బైక్‌లు, ఆటోలకు 80శాతం, నాలుగు చక్రాలు, ఆపైబడిన వాహనాలకు 60శాతం, ఆర్టీసీ వాహనాలపై 90శాతం రాయితీని ప్రభుత్వం విధించిందని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేపు ఐటీఐ అప్రెంటిస్‌షిప్ మేళా

జ్యోతినగర్, జనవరి 6: ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులకు సోమవారం రామగుండంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మోటార్ మెకానిక్, వెల్డర్, ప్లంబర్, ఇతర ట్రేడ్‌ల వారు అప్రెంటిస్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫా రం, ఆన్‌లైన్ అప్రెంటిస్‌షిప్ రిజిస్ట్రేషన్ పత్రం, పది, ఐటీఐ పాస్ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలతో హాజరు కావాలన్నారు.

ఈ నెల11న జడ్పీ సమావేశం

పెద్దపల్లి, జనవరి 6: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా బుధవారం జడ్పీ స్థాయీ కమిటీ సమావేశాలను పెద్దపల్లి జడ్పీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈనెల 12న వైద్య పోస్టులకు ఇంటర్వ్యూ

పెద్దపల్లి, జనవరి 6: జాతీయ ఆరోగ్య మిషన్ పథకం ద్వారా జిల్లాలోని పల్లె దవాఖానల్లో ఖాళీగా ఉన్న మూడు ఎంఎల్‌హెచ్‌పీ, బస్తీ దవాఖానల్లో రెండు మెడికల్ ఆఫీసర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి ఈనెల 12న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు కౌన్సిల్ రిజిస్ట్రేషన్, కులం, స్టడీ సర్టిఫికెట్లతో కూడిన ఒక సెట్ జిరాక్స్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు డీఎంహెచ్‌వో కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

22 వరకు ఓటరుగా నమోదుకు అవకాశం

మంథని, జనవరి 6: ఓటు హక్కు నమోదుకు ప్రభుత్వం ఈనెల 22 వరకు అవకాశం కల్పించిందని, సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి తమ పేరును నమోదు చేసుకోవాలని ఆర్డీవో హనుమానాయక్ సూచించారు. నియోజకవర్గంలోని పది మండలాల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో మంథని ఆర్డీవో హనుమానాయక్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో ఓటర్ల జాబితాకు సంబంధించి ముసాయిదా లిస్టును విడుదల చేశామన్నారు. జనవరి 1 వరకు 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇది వరకు ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు సైతం తమ పేర్లను సరి చూసుకోవాలని ఆర్డీవో సూచించారు.

నేషనల్ మెడలిస్టును అభినందించిన కలెక్టర్

ఆదిత్య తేజను అభినందిస్తున్న కలెక్టర్

మంథని, జనవరి 6: మంథనిలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఆదిత్య తేజ జాతీయ స్థాయిలో బ్రాన్ మెడల్ సాధించాడు. న్యూఢిల్లీలో డిసెంబర్ 14 నుంచి 19 వరకు జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో 35 కేజీల విభాగంలో రాష్ట్రం తరపున పాల్గొని మెడల్ సాధించాడు. అలాగే ఇటీవల నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో 35 కేజీల విభాగంలో ఆదిత్య తేజ గోల్డ్ మెడల్ సాధించాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జాతీయ, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు, జిల్లాకు ప్రత్యేక పేరును తీసుకొచ్చిన ఆదిత్య తేజను కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, ఎంఈవో దాసరి లక్ష్మి, హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, పీఈటీ డాక్టర్ దొమ్మటి రవి, ఎంఎన్‌వో హరి ప్రసాద్, పీఎం షేక్ పాల్గొన్నారు.

కైరోస్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

పలు రకాల ఎగ్జిబిట్లతో విద్యార్థులు

జ్యోతినగర్, జనవరి 6: రామగుండంలోని అయోధ్యనగర్‌లో శనివారం కైరోస్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రయోగాత్మకంగా 44 ఎగ్జిబిట్స్‌ను తయారు చేశారు. ఇందులో కోల్‌మైన్, సోలార్ సిస్టమ్, చంద్రయాన-3, వాల్‌కెన్ ఎగ్జిబిట్స్ ఆకర్షణగా నిలిచాయి. ఇక్కడ స్కూల్ కరస్పాండెంట్ జోసఫ్ జాయ్, హెచ్ఎం సీసీ జాయ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ లెక్చరర్ల జిల్లా కమిటీ ఎన్నిక

జూలపల్లి, జనవరి 6: తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎలిగేటి వెంకటేశం (జూలపల్లి), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ (ముత్తారం), కోశాధికారిగా నరేశ్ (గోదావరిఖని), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవేందర్(ధర్మారం), ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ(రామగుండం), సంయుక్త కార్యదర్శిగా రమేశ్(జూలపల్లి), మహిళా కార్యర్శులుగా గూడ అశ్విని(పెద్దపల్లి), శ్రావణి(పెద్దపల్లి), ఈసీ మెంబర్‌గా వనిత(జూలపల్లి)ను ఎన్నుకున్నారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభ్యున్నతి కోసం పాటుపడతామని వారు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 6: పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు అదే స్థాయిలో పెరిగిపోతున్నాయని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఆదనపు జిల్లా న్యాయూర్తి డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మార్కండేయకాలనీలోని శ్రీ కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. స్మార్ట్‌ఫోన్ వాడేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న, న్యాయవాదులు ఉన్నారు.

ఘనంగా స్పోర్ట్స్ డే

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 6: సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం పట్టణంలోని ఆపిల్ కిడ్స్ స్కూల్ స్పోర్ట్స్ డే వేడుకలు జరిగాయి. సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ మనాలీ ఠాకూర్ అతిథులుగా హాజరై స్పోర్ట్స్ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్, స్వచ్ఛంద సంఘాల బాధ్యులు ఉన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

కనుల పండువగా బొమ్మల కొలువు

రామగిరి, జనవరి 6: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బొమ్మల కొలువు కనుల పండువగా జరిగింది. స్థానిక సీఎన్‌సీఓపీ క్లబ్‌లో ఆర్జీ-3 ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు ఎస్.అలివేణి సుధాకర్ రావు, ఏపీఏ జీఎం సతీమణి కే.విజయలక్ష్మీవెంకటేశ్వర్లు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి కల్యాణీశ్రీనివాస్, డైరెక్టర్ పీపీ సతీమణి సునీతావెంకటేశ్వరరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా బొమ్మలను ప్రదర్శించగా అందరిని అలరించాయి. ఆలోచించేలా స్టాళ్లను ప్రదర్శించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు బొమ్మల కొలువును సందర్శించారు.



బొమ్మల కొలువును తిలకిస్తున్న సింగరేణి డైరెక్టర్ల సతీమణులు, అతిథులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

WANTED

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

LOST

★Neha W/o. Syed Maqsood Ahed H.No. 6-5-73, Vidyanagar, Sircilla Town, Rajanna Sircilla Dist. T.S. My possport No. K3613777 Lost Traveling Vidyanagar to Busstand by Auto any one find call me : 7794079640
NTK-317618

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

CHANGE OF NAME

★I, PADALA RAMADEVI, R/o. H.No. 1-2-477, Prakasham Road, Korutla, Jagityal District, TS. I have Changed after Marriage My Name as VESHALA LATHA, W/o. Veshala Murali.
NT-319320

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యంత్రాలతో పని గంటలు పెంచాలి

● ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర్‌రావు

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 6: భారీ యంత్రాలతో పని గంటలు పెంచి నూరు శాతం ఉత్పత్తి సాధించాలని ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర్‌రావు ఉద్యోగులకు సూచించారు. శనివారం ఓసీపీ-1 ప్రాజెక్టులో భాగంగా నూతనంగా కొనుగోలు చేసిన ఐదు డంపర్లు, ఒక డీజిల్ డోజర్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. రూ.2కోట్ల 80లక్షల విలువ గల 60 టన్నుల సామర్థ్యం గల ఐదు డంపర్లను, రూ.40 లక్షల విలువగల ఒక డీజిల్ డోజర్‌ను కొనుగోలు చేశామన్నారు. రక్షణ సూత్రాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి పనిలో భద్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎలీసా, ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, ఇంజినీర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, వర్క్‌షాప్ ఇన్‌చార్జి సత్యనారాయణ, ఇన్‌చార్జి మేనేజర్ కోటయ్య పాల్గొన్నారు.

8 రోజులు.. 2,69,461 అర్జీలు

● ఐదు గ్యారెంటీలకు 2,31,341
● ఇతర సమస్యలపై 38, 120 అర్జీలు

రామగుండం బల్దియా కార్యాలయంలో దరఖాస్తులు చేసుకునేందుకు బారులు తీరిన ప్రజలు

పెద్దపల్లి/కోల్‌సిటీ, జనవరి 6: ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు మంచి స్పందన వచ్చింది. గత నెల 28న ప్రారంభమైన కార్యక్రమం శనివారం ముగిసింది. పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా ఎనిమిది రోజుల్లో 2,25, 838 హౌస్‌హోల్డర్స్ గానూ 380 గ్రామ/ వార్డు సభలు నిర్వహించి 2,69,461 అర్జీలు స్వీకరించారు. ఇందులో ఐదు గ్యారెంటీలకు 2,31,341, ఇతర సమస్యలకు 38, 120 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్, రామగుండం మున్సిపాలిటీలలోని 114 వార్డులు, 13 మండలాల్లోని 266 జీపీల్లో వార్డు/ గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ అర్జీలను ఈనెల 17లోగా ఆన్‌లైన్ చేయడంపై కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ దృష్టిపెట్టారు. కాగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో వార్డు సభలు ముగిసిన కూడా శనివారం నగర పాలక కార్యాలయానికి మళ్లీ దరఖాస్తులు పోటెత్తాయి. ఉదయం నుంచి సాయ ంత్రం వరకు వేల సంఖ్యల్లో ప్రజలు ఆయా పథకాలకు దరఖాస్తులు సమర్పించారు. నగర పాలక కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటుచేసి సిబ్బంది ద్వా రా దరఖాస్తులు స్వీకరించారు. ఐతే శనివారం రాత్రి వ రకు ఇంచుమించు రామగుండం కార్పొరేషన్‌లో 50 వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అంచనా.

మండలాల వారీగా..

అంతర్గాం 10,182, ధర్మారం 20,971, ఎలిగేడు 9,254, జూలపల్లి 12,148, కమాన్‌పూర్ 9,414, మంథని 15,592, ముత్తారం 10,576, ఓదెల 17,705, పాలకుర్తి 13,434, పెద్దపల్లి 24,777, రామగిరి 13,114, కాల్వ శ్రీరాంపూర్ 15,636, సుల్తానాబాద్ 19,269, మంథని మున్సిపాలిటీ 5,257, పెద్దపల్లి మున్సిపాలిటీ 15,690, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 49,192, సుల్తానాబద్ మున్సిపాలిటీలో 7,250 దరఖాస్తులు అందాయని అధికారులు వెల్లడించారు.

★ రోజు వారీగా ...

గత నెల 28న 24, 347, 29న 33, 705, 30న 39,802, జనవరి 2న 47,865, 3న 44,682, 4న 33,804, 5న 27,807, 6న 17,449 అర్జీలు అందాయి.

పెద్దపల్లి పార్లమెంట్ సమావేశానికి ధర్మారం నాయకులు

ధర్మారం, జనవరి 6: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సమావేశానికి ధర్మారం మండలం నుంచి పార్టీ నాయకులు హాజరయ్యారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, ఆర్‌బీఎస్ మండల కో-ఆర్డినేటర్ పాకాల రాజయ్య, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దొనికెని తిరుపతి గౌడ్ తదితర నాయకులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద ధర్మారం మండల నాయకులు

మండల కేంద్రంలోని సాయి మణికంత మోడ్రన్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా విద్యార్థినులకు సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎండీ జైన రమాదేవి, కరస్పాండెంట్ జైన సురేశ్‌కుమార్, రమాదేవి బహుమతులు అందజేశారు.
– ధర్మారం, జనవరి 6